క్లుప్తంగా

నేడు విద్యుత్ అంతరాయం

భద్రాచలంఅర్బన్: భద్రాచలం పట్టణ పరిధిలో నేడు (మంగళవారం) విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని భద్రాచలం విద్యుత్ శాఖ ఏఈ రాజారావు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పట్టణంలోని కొర్రాజుల గుట్ట, భద్రాచలం విద్యుత్ సబ్ స్టేషన్‌లో మరమ్మతు పనులు చేపట్టనున్న కారణంగా.. ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని తెలిపారు. పట్టణ ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

ఎమ్మెల్యేకు పరామర్శ

అశ్వాపురం: పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తల్లి రాములమ్మ సోమవారం మృతి చెందగా మణుగూరులో ఎమ్మెల్యే నివాసంలో రాములమ్మ మృతదేహానికి డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, ఎంపీపీ ముత్తినేని సుజాత, వైస్ ఎంపీపీ బేతం రామకృష్ణ, ప్రజాప్రతినిధులు, నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించి ఎమ్మెల్యే పాయంను పరామర్శించారు. నివాళులు అర్పించిన వారిలో జిల్లా, మండల కో ఆప్షన్ సభ్యులు షర్పియుద్దిన్, ఎస్‌కె.ఖధీర్, నెల్లిపాక పీఏసీఎస్ చైర్మన్ తుక్కాని మధుసూదన్‌రెడ్డి, ఎంపీటీసీల సంఘం మండల అధ్యక్షుడు కమటం నరేష్, కాంగ్రెస్ నాయకులు గాదె కేశవరెడ్డి, కోమటి రెడ్డి వెంకటరెడ్డి, బూరెడ్డి వెంకటరెడ్డి, ముత్తినేని వాసు, వేములపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

మణుగూరురూరల్: ఇఫ్టూ ఏరియా ఐదో మహాసభలు సోమవారం పట్టణంలోని డీవీఆర్ ఫంక్షన్‌హాల్‌లో జరిగాయి. మహాసభల అనంతరం రాష్ట్ర నాయకుల సమక్షంలో ఇఫ్టూ ఏరియా నూతన కమిటీని ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా జెల్లా అశోక్, కార్యదర్శిగా బొల్లం మల్సూర్, సహాయ కార్యదర్శిగా బత్తుల వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడిగా వేర్పుల జానయ్య, కోశాధికారిగా జంపాల యాకయ్యలతో పాటు మరో 12 మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. నూతన కమిటీని ఇఫ్టూ జిల్లా అధ్యక్షుడు ఆర్.మధుసూధన్‌రెడ్డి అభినందనలు తెలిపారు.

సమస్యలపై ఉద్యమించాలి

బూర్గంపాడు: ప్రజా సమస్యల పరిష్కారానికి పాలకులపై ఉద్యమించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా పిలుపునిచ్చారు. సారపాకలోని పార్టీ కార్యాలయంలో సోమవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కార్మికులు ఏళ్ల తరబడి తమ సమస్యల పరిష్కారానికి ఎదురుచూస్తున్నారని, వారికి మద్దతుగా ఉద్యమాలకు సిద్ధం కావాలని అన్నారు. ఈ నెల 23న సారపాకలో నిర్వహించనున్న ఏఐటీయూసీ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు నరాటి ప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పార్టీ నాయకులు కేవీరావు, ఎస్.పుల్లారెడ్డి,మల్లికార్జున్, బర్ల వెంకటేశ్వర్లు, మొవ్వ వెంకటేశ్వరరావు, పేరాల శ్రీనివాస్, పాండవుల బిక్షం, జహీర్, బాలకృష్ణ, ముంతాజ్ పాల్గొన్నారు.

ఆర్థిక చేయూత

భద్రాచలంటౌన్: భద్రాచలం పట్టణంలోని కొర్రాజులగుట్ట కాలనీకి చెందిన, అనారోగ్యంతో బాధపడుతున్న యశోదకు పరివర్తన యశోద ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం ఆర్థిక సహాయం అందించారు. యశోదకు గత ఎనిమిది నెలలుగా మెడ నరాలు పనిచేయకపోవడంతో పక్షవాతం వచ్చింది. భర్త కూడా పట్టించుకోక పోవడంతో అనేక ఇబ్బందులు పడుతోంది. కాలనీకి చెందిన అప్పన దాసు బాబు పరివర్తన యశోద ఫౌండేషన్ సేవా సమితి దృష్టికి సమస్యను తీసుకెళ్లగా.. సేవా సమితి అధ్యక్షుడు కొమ్మగిరి వెంకటేశ్వర్లు యశోదకు బియ్యం, నిత్యవసర వస్తువులతో పాటు రూ.3 వేలు అందించారు. కార్యక్రమంలో సేవా సమితి సభ్యులు మారం ఈశ్వరరెడ్డి, లంకా యుగేందర్, కొమ్మగిరి నిహల్, అలవాల రాజా పెరియర్, సతీష్ మాదిగ, మేకల లత, తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేట్‌లో అధిక ఫీజులు

కరకగూడెం: తెలంగాణ రాష్ట్రంలో చదువుకునే రోజులు పోయి చదువును కొనే రోజులు వచ్చాయని, ఇందుకు కారణమైన ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజులను నియంత్రిచేవారే కరువయ్యారని ఎస్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుర్గం ప్రేమ్ కుమార్ ధ్వజమెత్తారు. ఈ మేరకు అయన సోమవారం మండల పరిధిలోని తాటి గూడెం గ్రామంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. ప్రస్తుతం విద్యా సంవత్సరం ప్రారంభమైనప్పటికీ ఇంకా ప్రభుత్వం ఫీజు స్ట్రక్చర్ డిసైడ్ చేయలేదని విమర్శించారు. దీంతో కార్పొరేట్ స్కూళ్లు అందినకాడికి దోచుకుంటున్నాయని పేర్కొన్నారు. సమావేశంలో నాయకులు దుర్గం సందీప్, సురేందర్, జాడి ప్రకాష్, జిమ్మిడి జగదీష్, జాడి దినేష్, రితీష్ జాడి వినయ్ తదితరులు పాల్గొన్నారు.

బీమా చెక్కు అందజేత

కరకగూడెం: పినపాక మండల పరిధిలోని ఉప్పాక గ్రామానికి చెందిన 108 పైలట్ కాలేవారు సాయి కుమార్ గతేడాది మృతిచెందగా.. ఈఎంఆర్ఐ సంస్థ బీమా సొమ్ము రూ.5 లక్షల చెక్కును సోమవారం మృతుడి తల్లిదండ్రులకు అందజేశారు. వారి ఇంటి వద్ద జిల్లా ప్రోగ్రామింగ్ అధికారి భూమా నాగేందర్ ఆ మొత్తాన్ని అందించారు. కార్యక్రమంలో ఈఎంఈ దుర్గా ప్రసాద్, పినపాక మండల 108 సిబ్బంది అప్పిరెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో బక్రీద్ వేడుకలు


అశ్వారావుపేటరూరల్: ప్రార్థనకు జాతీయ జెండా రంగు దుస్తులతో హాజరైన ముస్లింలు

బక్రీద్ పండుగను ముస్లింలు సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఈద్గా, మజీద్‌లలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మత పెద్దలు ఖురాన్ బోధించారు. త్యాగానికి ప్రతీక బక్రీద్ అని, ఉన్నదానిలో కొంత పంచిపెట్టడానికి ఈ పండుగ స్ఫూర్తిగా నిలుస్తుందని వివరించారు. నమాజ్ తరువాత ఒకరినొకరు ఆలింగనం చేసుకుని, బక్రీద్ పండుగ శుభాకాంక్షలు చెప్పుకున్నారు. పలువురు రాజకీయ నాయకులు ప్రార్థనల్లో పాల్గొని, శుభాకాంక్షలు తెలిపారు. కాగా, ఈద్గా, మసీదులకు పెద్ద సంఖ్యలో ముస్లింలు తరలిరావడంతో ఆ ప్రాంతాలు కిటకిటలాడాయి.

– సాక్షి నెట్‌వర్క్


అశ్వారావుపేటరూరల్: ఈద్గాలో నమాజ్ చేస్తున్న ముస్లింలు


శుభాకాంక్షలు చెప్పకుంటున్న చిన్నారులు


దమ్మపేట: ఈద్గాలో సామూహిక ప్రార్థనలు..


చంద్రుగొండ: పండుగ శుభాకాంక్షలు చెప్పకుంటున్న దృశ్యం


భద్రాచలంటౌన్: ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్న ముస్లింలు


బూర్గంపాడు మసీద్‌లో..


కరకగూడెం మసీద్‌లో దువా చేస్తున్న ముస్లింలు


గుండాల మసీదులో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు


అన్నపురెడ్డిపల్లి: మసీద్‌లో నమాజ్ చేస్తూ..


దుమ్ముగూడెం: ముస్లింలకు బోధిస్తున్న మతపెద్ద


చర్లలో ప్రార్థనలు..


ములకలపల్లి: ఖురాన్ వింటున్న ముస్లింలు

విద్యుత్ ప్రజావాణికి స్పందన


భద్రాచలంఅర్బన్: వినియోగదారుడి సమస్యను తెలుసుకుంటున్న డీఈ, ఏడీఈ


దమ్మపేట: మందలపల్లిలో ఏఈ సాయికిరణ్‌కు వినతిపత్రం అందజేస్తున్న రైతులు


అశ్వారావుపేటరూరల్: విద్యుత్ సమస్యలను పరిష్కరించేందుకు ఏర్పాటు చేసిన విద్యుత్ ప్రజావాణి కార్యక్రమానికి వినియోగదారుల నుంచి స్పందన లభించింది. సోమవారం అశ్వారావుపేట సబ్ డివిజన్ పరిధిలోని అశ్వారావుపేట సెక్షన్ ఆఫీస్, మండలంలోని వినాయకపురం సబ్ స్టేషన్, దమ్మపేట, గండుగులపల్లి సెక్షన్ ఆఫీసులలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక కార్యాలయలంలో ట్రాన్స్‌కో ఏడీఈ బి.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో వినియోగదారుల నుంచి వినతులను స్వీకరించారు. మొత్తం 10 వినతలు వచ్చాయి. వీటిల్లో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల కెపాసిటి పెంపు, మిడిల్ స్తంభాలను ఏర్పాటు, లోవోల్టేజీ సమస్య, పామాయిల్ తోటల్లో విద్యుత్ లైన్ల పునరుద్ధరణ, విద్యుత్ శాఖలో ఖాళీలు భర్తీ తదితర వినతులు ఉన్నట్లు ఏడీఈ తెలిపారు. ఆయా సమస్యలను త్వరలోనే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని, ఖాళీ పోస్టుల భర్తీ సమస్య గురించి ఉన్నతాధికారులకు తెలియజేస్తామని చెప్పారు.

దమ్మపేట: విద్యుత్ వినియోగదారులు, స్థానిక రైతుల నుంచి విద్యుత్ సంబంధిత సమస్యలను వినతుల రూపంలో ప్రజావాణి కార్యక్రమంలో అధికారులు స్వీకరించారు. సోమవారం మండలంలోని మందలపల్లి, గండుగులపల్లి విద్యుత్ సెక్షన్ కార్యాలయాల్లో ట్రాన్స్‌కో ఏఈలు సాయికిరణ్, మహేష్‌ల ఆధ్వర్యంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. పామాయిల్ క్షేత్రాల్లో చెట్లు తాకుతున్న ఎల్‌టీ లైన్లను మార్చడం, 11 కేవీ లైన్లలో అవసరమున్న చోట అదనపు కరెంటు స్తంభాలను ఏర్పాటు చేయడం తదితర సమస్యలు రాగా.. సమస్యలు పరిష్కరిస్తామని ఏఈ సాయికిరణ్ తెలిపారు. అయితే హై వోల్టేజ్ 33 కేవీ లైన్ల కింద పామాయిల్ చెట్లను సాగు చేయవద్దని రైతులకు సూచించారు. కార్యక్రమంలో ట్రాన్స్‌కో సబ్ ఇంజనీర్ వెంకట్, లైన్ ఇన్‌స్పెక్టర్లు ప్రసాద్, ఆర్.వెంకటేశ్వరరావు, లైన్‌మెన్లు దుర్గాప్రసాద్, రాంకుమార్, రైతులు చిన్నశెట్టి యుగంధర్, చెక్కిరాల మల్లేశ్వరరావు, రాంశెట్టి పుల్లారావు, చిన్నశెట్టి గోపి తదితరులు పాల్గొన్నారు.

భద్రాచలంఅర్బన్: భద్రాచలం విద్యుత్ శాఖ కార్యాలయంలో సోమవారం విద్యుత్ సమస్యలపై ప్రజావాణి కార్యక్రమం ప్రారంభమైంది. దీనిలో భాగంగా భద్రాచలం పట్టణానికి చెందిన 9 మంది విద్యుత్ వినియోగదారులు తమ సమస్యలను అధికారులకు తెలియజేశారు. వీరిలో కేవలం గృహజ్యోతి పథకంపై ఉన్న పలు సందేహాలకు సంబంధించి మాత్రమే ఐదుగురు వినియోగదారులు ప్రజావాణిలో పాల్గొనగా.. మరో నలుగురు తమ ఇంటిపై ఉన్న విద్యుత్ వైర్లను తొలగించాలని వినతిపత్రం అందించారు. విద్యుత్ శాఖ ఏడీఈ వేణు, ఏఈ రాజారావు వినతులను స్వీకరించగా.. డీఈ జీవన్ కుమార్ పరిశీలించారు.

దుమ్ముగూడెం: దుమ్ముగూడెం విద్యుత్ సబ్ స్టేషన్ ఆవరణలో సోమవారం విద్యుత్ ప్రజావాణి కార్యక్రమాన్ని అధికారులు నిర్వహించారు. ప్రజల నుంచి సమస్యలను దరఖాస్తు రూపంలో స్వీకరించారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ అధికారులు మాట్లాడుతూ.. గృహ జ్యోతి జీరో బిల్ రాని వారు ఎంపీడీఓ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సబ్ ఇంజనీర్ రాజేష్, ఎస్ఎల్ఐ నర్సింహరావు, లైన్ ఇన్‌స్పెక్టర్ ఉదయ్‌కుమార్, లైన్‌మేన్ నాగేశ్వరరావు, జెఎల్‌యం రాజేష్, సిబ్బంది పాల్గొన్నారు.

చర్ల: మండల కేంద్రమైన చర్లలోని విద్యుత్ శాఖ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యాక్రమాన్ని నిర్వహించారు. విద్యుత్ సంబంధిత సమస్యల పరిష్కారం కోసం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1.00 వరకు ఈ కార్యక్రమాన్ని కొనసాగించారు. ప్రజావాణిలో విద్యుత్ బిల్లుల సంబంధిత ఫిర్యాదులు రాగా.. స్వీకరించిన అధికారులు వాటికి పరిష్కారం చూపుతామని తెలిపారు.



కాంగ్రెస్ నాయకుల పరామర్శ

దమ్మపేట: పాముకాటుకు గురైన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిని, కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు. సోమవారం దమ్మపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మద్దిశెట్టి సత్యప్రసాద్, సరోజనాపురం గ్రామంలోని తన నివాసంలో పాముకాటుకు గురికాగా.. ఆస్పత్రిలో సంబంధిత వైద్యం అనంతరం ఇంటిలో విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న మండల కాంగ్రెస్ నాయకులు సత్యప్రసాద్‌ను పరామర్శించి, ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. కార్యక్రమంలో నాయకులు చిన్నశెట్టి యుగంధర్, కేవీ సత్యనారాయణ, కక్కిరాల రమేష్, చక్కిరాల మల్లేశ్వరరావు, చిన్నశెట్టి చిట్టిబాబు, చిన్నశెట్టి గోపి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకులు..

దుమ్ముగూడెం: మండలంలోని నడికుడి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ జగిడి లచ్చమ్మ, ఉబ్బ జ్ఞానేశ్వర్‌లను బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అన్నె సత్యనారయణమూర్తి సోమవారం పరామర్శించారు. లచ్చమ్మ గత కొన్నిరోజులుగా అనారోగ్యంతో ఉంటూ ఇటీవల ఖమ్మం కిమ్స్ హాస్పటల్‌లో వైద్యం చేయించుకుని ఇంటి దగ్గర విశ్రాంతి తీసుకుంటుండగా పరామర్శించి ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు.

అలాగే గత కొంత కాలం క్రితం యాక్సిడెంట్లో కాలు విరిగిన దుమ్ముగూడెం ఆత్మారామ్ దేవాలయ కమిటీ మెంబర్ ఉబ్బ నరసింహారావు కుమారుడు జ్ఞానేశ్వర్‌ను పరామర్శించారు. ఆయన వెంట నాయకులు దామెర్ల శ్రీనివాసరావు, పోడియం సుబ్బారావు, తుష్టి రాజేష్, జగిడి అర్జున్, సున్నం వెంకటేశ్వర్లు, రేగుబల్లి ఉపసర్పంచ్ జెట్టి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పోరాటాలతోనే సమస్యల పరిష్కారం

గుండాల: మండలంలో నెలకొన్న ప్రధాన సమస్యలను ప్రభుత్వాలు, అధికారులు పట్టించుకోవడం లేదని, ఆ సమస్యలను పరిష్కారం కావాలంటే పోరాటాల ద్వారానే సాధ్యమవుతుందని న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకుడు, ఎంపీపీ ముక్తి సత్యం అన్నారు. మండలంలోని కొడవటంచ గ్రామంలో న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గుండాల –కొడవటంచ గ్రామాల మధ్య కిన్నెరసానిపై లోలెవల్ వంతెన ఉన్నప్పటికీ వర్షాకాలం వాగు ఉధృతి పెరిగి దాటలేని పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి పరిష్కారంగా వాగుపై హైలెవల్ వంతెన నిర్మించాలని డిమాండ్ చేశారు. మరోవైపు ఏడుమెలికల వాగుపై నిర్మించిన చెక్‌డ్యాం, కాలువ పూర్తిగా ఇసుక మేటలు వేసి నీళ్లుపారే పరిస్థితి లేదని, దీంతో మూడు చెరువులకు నీళ్లు అందడం లేదని తెలిపారు. ఈ సమస్యలపై దశలవారీ పోరాటానికి సిద్ధమైనట్లు తెలిపారు. సమావేశంలో పర్శిక రవి, వజ్జ ఎర్రయ్య, కల్తి రాంమూర్తి, వజ్జ మంగయ్య, యానయ్య, మల్లయ్య, ఈసం కృష్ణ, రమేష్, వై.వెంకన్న, కోరం సీతారాములు, గడ్డం లాలయ్య, గోపయ్య, లాలు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎంపీపీ ముక్తి సత్యం

పేకాట రాయుళ్ల అరెస్ట్

భద్రాచలంఅర్బన్: రహస్య స్థావరంలో పేకాట ఆడుతున్న ఏడుగురిని పోలీసులు సోమవారం అరెస్ట్ చేశారు. పట్టణంలోని సుభాష్‌నగర్ కాలనీ కొంత మంది పేకాట ఆడుతున్నట్లు విశ్వసనీయ సమాచారం మేరకు భద్రాచలం టౌన్ ఎస్సై విజయలక్ష్మి తన సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించారు. ఈ క్రమంలో పేకాట ఆడుతున్న ఏడుగురు వ్యక్తులు పోలీసులకు పట్టుబడ్డారు. వారి వద్ద నుంచి రూ.3,500 నగదు, రెండు ద్విచక్ర వాహనాలు, 6 సెల్ ఫోన్లు, ప్లేయింగ్ కార్డ్సును స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. పట్టుబడిన వ్యక్తులను భద్రాచలం టౌన్ పోలీస్‌స్టేషన్‌కి తరలించి, కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు.

రాపిడ్ ఫీవర్ సర్వే

చర్లరూరల్: చర్ల మండలంలోని సత్యనారాయణపురం పీహెచ్‌సీ పరిధిలోని మామిడిగూడెం, కుదునూరు, దేవరపల్లి, తేగడ, ఎర్రబోరు, ఆర్.కొత్తగూడెం గ్రామాల్లో సోమవారం వైద్య సిబ్బంది రాపిడ్ ఫీవర్ సర్వే నిర్వహించారు. సీజనల్ వ్యాధులు, అసంక్రమిత వ్యాధులపై అవగాహన కల్పిస్తూ.. జ్వరాలు ఉన్న వారికి వైద్య చికిత్సలు అందించారు. ఇళ్లల్లో ఉన్న నీటి నిల్వలను తొలగిస్తూ.. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.

నేడు వీడియో కాన్ఫరెన్స్

ములకలపల్లి: రైతునేస్తం కార్యక్రమంలో భాగంగా ములకలపల్లి రైతువేదికలో నేడు వీడియో కాన్ఫరెన్స్ ఏర్పాటు చేసినట్లు మండల వ్యవసాయాధికారి కరుణామయి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వానాకాలంలో వరిసాగు అంశంపై వ్యవసాయ శాస్త్రవేత్తలు వివరిస్తారని, ఉదయం 10 గంటలలోగా రైతులు హాజరు కావాలని సూచించారు.

నాణ్యమైన విత్తనాలను ఎంచుకోవాలి

గుండాల: ఖరీఫ్‌లో రైతులు అధిక దిగుబడినిచ్చే నాణ్యమైన విత్తనాలను ఎంపిక చేసుకోవాలని ఏడీఏ తాతారావు సూచించారు. మండల కేంద్రంలో సోమవారం మన గ్రోమోర్ సెంటర్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఎవరైనా నకిలీ విత్తనాలు సరఫరా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎరువులు, పురుగుమందులు, విత్తనాలు తీసుకునే రైతులు బిల్లులు ఖచ్చితంగా తీసుకోవాలని సూచించారు. ఈ ప్రాంతంలో వర్షాలు లేనందున రైతులు తొందరపడి విత్తనాలు నాటుకోవద్దని తెలిపారు. కోరమండల్ కంపెనీ ఏజీఎం శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. మన గ్రోమోర్ సెంటర్‌లో అన్ని రకాల విత్తనాలు, పురుగుమందులు, ఎరువులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక వ్యాపారులు మానాల వెంకటేశ్వర్లు, తిరొక్కవళ్లూరి వెంకన్న, ఈసం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.


మన గ్రోమోర్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న ఏడీఏ తాతారావు

'మేధావులను కేంద్రం నిర్బంధిస్తోంది..'

చంద్రుగొండ: ప్రజల గొంతుకై నిలుస్తున్న మేధావులు, రచయితలను కేంద్ర ప్రభుత్వం నిర్బంధిస్తోందని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ జిల్లా నాయకుడు ఎస్‌కె.ఉమర్ విమర్శించారు. మండల కేంద్రం చంద్రుగొండలో సోమవారం జరిగిన ఆ పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రముఖ రచయితలు అరుంధతిరామ్, షేక్ షౌకత్ హుసేన్‌లను ప్రాసిక్యూట్ చేసేందుకు కేంద్రం అనుమతి ఇవ్వడం సరికాదన్నారు. ప్రాసిక్యూషన్‌ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు వరికూటి వెంకట్రావ్, కొండపనేని సత్యనారాయణ, బానోత్ భీముడు, మహిళా సంఘం నాయకురాలు ఎస్‌కె.జరీన బేగం పాల్గొన్నారు.

దోమల మందు పిచికారీ

మణుగూరురూరల్: సీజనల్ వ్యాధుల నివారణ ముందస్తు చర్యల్లో భాగంగా మణుగూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో పట్టణంలోని మహాత్మా జ్యోతిరావుపూలే బీసీ బాలుర గురుకుల కళాశాల, హాస్టల్‌లో సోమవారం దోమల మందు పిచికారీ చేశారు. ఈ సందర్భంగా పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ శివకుమార్ మాట్లాడుతూ.. వర్షాకాల నేపథ్యంలో సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగ్యూ వంటివి ప్రబలే అవకాశం ఉందని, వ్యాధుల నివారణ కోసం మండల వ్యాప్తంగా ఉన్న గ్రామాల్లో, హాస్టళ్లలో దోమల మందును పిచికారీ చేస్తున్నామని తెలిపారు. ఏఎంఓ గొంది వెంకటేశ్వర్లు, వైద్య సిబ్బంది రాంప్రసాద్, సుమ, భవాని, పాఠశాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

చర్లరూరల్: మండలంలోని వసతి గృహాలలో సోమవారం దోమల మందు పిచికారీ చేశారు. అలాగే కొయ్యూరు పీహెచ్‌సీ పరిధిలోని 23 గ్రామాలకు ఏసీయం 5 శాతం మందును స్ప్రే చేశారు. కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్ హనుమంతు, హెల్త్ సూపర్ వైజర్ రాంప్రసాద్, హెల్త్ అసిస్టెంట్లు ధర్మారావు, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

సాగునీరు విడుదల


లిఫ్ట్ నుంచి నీరు విడుదల చేస్తున్న జెడ్పీటీసీ సీతమ్మ

దుమ్ముగూడెం: మండలంలోని బండిరేవు గ్రామంలోని ప్రగళ్లపల్లి లిఫ్ట్ నుంచి కాలువల ద్వారా నీటిని జెడ్పీటీసీ తెల్లం సీతమ్మ సోమవారం విడుదల చేశారు. రైతులు నార్లు పోసి నీటి కోసం ఎదురుచూస్తున్నారు. వర్షాలు పడకపోవడంతో ఇబ్బంది పడుతుండటంతో నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ మాట్లాడుతూ.. లిఫ్ట్ నిర్వహణ సక్రమంగా జరగాలంటే రైతులు నీటి తిరువా సకాలంలో చెల్లించాలని సూచించారు. కార్యక్రమంలో రైతులు కొమ్ము రంజిత్‌కుమార్, తంత్రపల్లి శ్రీను, మునేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఉమ్మడి మండలాన్ని ప్రామాణికంగా తీసుకోవాలి

కరకగూడెం: పినపాక మండలంలోని ఐలాపురం మినీ గురుకులం పాఠశాలలో ఒకఉమ్మడి మండలంగానే అడ్మిషన్లు కేటాయించాలి ఒకటవ తరగతి అడ్మిషన్ల విషయంలో ఉమ్మడి పినపాక మండలంగానే అడ్మిషన్లు కేటాయించాలని సీపీఎం మండల కార్యదర్శి కొమరం కాంతారావు అధికారులను విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన సోమవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ.. కరకగూడెం మండలం నూతనంగా ఏర్పడడంతో మండలంలోని గిరిజన విద్యార్థులకు అడ్మిషన్లు దొరకడం లేదని, ఉమ్మడి పినపాక మండలంగానే మొదటి ప్రాధాన్యత ఇచ్చేలా అధికారులు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. సత్యం, నరేష్ పాల్గొన్నారు.

వరుణుడి కరుణ కోసం పూజలు

బూర్గంపాడు: మృగశిర కార్తెలో కూడా తొలకరి దోబూచులాడుతోంది. అప్పుడప్పుడు పడుతున్న జల్లులతో విత్తనాలు వేసుకునేందుకు పదును సరిపోవటం లేదు. వరుణుడి కరుణ కోసం రైతులు ఆశగా ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలో వానలు కురవాలని నాగినేనిప్రోలు రెడ్డిపాలెం గ్రామంలో రైతులు, మహిళలు ప్రత్యేక పూజలు చేశారు. 108 బిందెలతో బొడ్రాయికి, ముత్యాలమ్మకు జలాభిషేకాలు చేశారు. అనంతరం రామాలయంలో స్వామివారికి పంచామృతాలతో అభిషేకాలు చేశారు.అనంతరం ప్రత్యేక పూజలు చేసి, తీర్థప్రసాదాలను అందించారు.


బొడ్రాయికి జలాభిషేకం చేస్తున్న రైతులు, మహిళలు